# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 31 డిసెంబర్ 2023 | SIDDIPET | పేజీలు : 8

SUNDAY, DECEMBER 31, 2023 | | PAGES


- రూ.మహాలక్ష్మి పథకం కోసం పరుగులు
- ఉదయం నుంచే గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు
- చలిలో వృద్ధులు, మహిళల అవస్థలు
- అవకాశం కోల్పోతామేమోననే ఆందోళన
- నిరంతర ప్రక్రియ అంటున్న అధికారులు, నిర్వాహకులు

మధ్యపేజీల్లో..

- అర్హులకు రూ.500కే సిలిండర్ అందించనున్న ప్రభుత్వం
- మెదక్ జిల్లాలో 2,35,412, సంగారెడ్డి జిల్లాలో 5,66,858 కనెక్షన్లు



సిద్దిపేటలో ఈ కేవైసీ కోసం ఫొటో తీస్తున్న ఏజెన్సీ సిబ్బంది

# ఈ కేవైసీ ఇక్కట్లు




ఈ కేవైసీ కోసం సిద్దిపేటలోని గ్యాస్ ఏజెన్సీ ఎదుట బారులు తీరిన వినియోగదారులు

**ఈ కేవైసీ అప్‌డేట్ చేయించుకుంటేనే** మహాలక్ష్మి పథకం కింద రూ.500 సిలిండర్ అందుతుందని పెద్దఎత్తున ప్రచారం కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల వద్దకు ప్రజలు పరుగులు తీస్తున్నారు. కనెక్షన్ పేపర్లు, ఆధార్ కార్డు తీసుకుని ఉదయం 6 గంటల నుంచే క్యూలో నిలబడుతున్నారు. కనెక్షన్ ఎవరి పేరుమీద ఉంటే వారి వివరాలు నమోదు చేయించుకోవాల్సి ఉండటంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రైవేటు వాహనాలు మాట్లాడుకుని మరీ మండల కేంద్రాలకు వస్తున్నారు. ఎముకలు కొరికే చలిలో వృద్ధులు, మహిళలు గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు గ్యాస్ రాయితీకి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికారులు, నిర్వాహకులు సూచిస్తున్నారు. మెదక్ జిల్లాలో మొత్తం 17 ఏజెన్సీలుండగా 2,35,412 కనెక్షన్లు, సంగారెడ్డి జిల్లాలో 35 ఏజెన్సీల్లో 5,66,858 కనెక్షన్లు ఉన్నాయి. - మెదక్/ సంగారెడ్డి, (నమస్తే తెలంగాణ) డిసెంబర్ 30

# హామీలు నెరవేరుస్తాం

- సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ప్రజాపాలనతో ప్రజల వద్దకు వచ్చాం
- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్‌లలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

8



తెల్లాపూర్ విద్యుత్‌నగర్‌లో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సమీక్షా సమావేశంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మధ్య వాగ్వాదం

# అంతా మా ఇష్టం

- ఇష్టం ఉంటే ఉండండి.. లేకపోతే వెళ్లండి
- ఎమ్మెల్యేను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి కొండా సురేఖ
- కొమురవెల్లి మల్లన్న జాతర ఏర్పాట్ల సమీక్షలో ప్రొటోకాల్ వివాదం
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- సమావేశాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యే పల్లా..

8

**‘అంతా మా ఇష్టం..** ఇష్టముంటే ఉండండి.. లేకపోతే వెళ్లండి’.. ఇది ఓ ఎమ్మెల్యేను ఉద్దేశించి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. కొమురవెల్లి మల్లన్న కల్యాణ మహోత్సవం, జాతర ఏర్పాట్లపై శనివారం సిద్దిపేట పట్టణ శివారులోని ఓ హోటల్‌లో మంత్రి అధ్యక్షతన కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారిక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేగా ఓడిపోయిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. దీంతో ఎమ్మెల్యే పల్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. దీంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

- సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 30



సమావేశాన్ని బహిష్కరించి వస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# కేసీఆర్ హయాంలోనే గ్రామాలకు మహర్దశ

- కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధానాలు కొనసాగించాలి
- స్వచ్ఛతలో తెలంగాణకే అత్యధిక అవార్డులు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- పోతారంలో జీపీ, ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలు ప్రారంభం

8



దుబ్బాక మండలం పోతారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి